నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 26 జనవరి 2025 | పేజీలు 8

# ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత : వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విదేశీ పాలన నుంచి స్వతంత్ర పాలన దిశ గా సాగిన పోరాట ఫలితమే గణతంత్ర రాజ్య స్థాపన అని, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన మహా నాయకుల త్యాగాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించినా.. జనవరి 26, 1950 వరకు బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టాల ద్వారానే పరిపాలన సాగేదన్నారు. భారత పౌరులందరు స్వరాజ్య ఫలాలు పొంది అందరికి సమ న్యాయం జరిగే దిశగా రూపొందించిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చిన సందర్భంగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించుకున్నట్లు తెలిపారు. దేశంలో

-మిగతా 2లో

## త్వరలో గ్రామీణ రహదారులకు
# సరికొత్త సొగసులు

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు నియోజకవర్గంలో శర వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులు, ఎంపీడీవోలతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మొదటి విడతగా 199 సిమెంట్ రోడ్లను రూ.10.34 కోట్లతో మంజూరు చేసి ఇప్పటివరకు 143 రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించగా, మిగిలిన రహదారి నిర్మాణాలను కూడా త్వరగా పూర్తిచేసి త్వరలో ప్రారంభోత్సవాలు చేసి పల్లెల్లో రహదారులను అందంగా ముస్తాబు చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజక వర్గంలో రూ.10.20 కోట్లతో నూతనంగా మరిన్ని సిమెంట్ రోడ్లను మంజూరు చేశామని, ప్రత్యేక కార్యాచరణతో సిమెంట్ రోడ్లను వేగంగా పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని



-మిగతా 2లో

## జగనన్న కాలనీల్లో సమస్యలను
# పరిష్కరించండి

- సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్
- తాగునీరు పరిష్కారానికి సత్వర చర్యలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

బుచ్చిరెడ్డిపాలెం నగరంలోని మంగలికట్ట జగనన్న కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక నివాసితులు చైర్ పర్సన్ వినతి పత్రం అందజేశారు. వినతిలో తాగునీటి సమస్య, అప్రోచ్ రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై పలు అంశాలను పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. రెండేళ్లుగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మరుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, దీంతో దుర్గంధం వెదజల్లుతూ.. దోమలు విజృంభణతో వ్యాధులు, జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. అంతేకాక రోడ్లు లేకపోవడంతో మరుగునీరుతో రోడ్లు బురదమయమై అస్తవ్యస్తంగా ఉందని,

-మిగతా 2లో

# మేయర్ భర్త @ కమీషనర్ సీసీ



- కార్పొరేషన్లో రగడ
- ఒకరిపై ఒకరు కేసులు
- మళ్లీ మొదలైన రాగదల కంపు

లోపల పేజీలో

ఈ మధ్య కార్పొరేషన్లో గొడవలకు గ్యాప్ వచ్చిందని ప్రశాంతంగా ఉండనుకొన్న సమయంలో.. మళ్ళీ రగడ జరిగి గొడవలు సంప్రదాయాన్నీ కొనసాగించారు. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొన్నారు. వివరాలిలా ఉన్నాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్

### ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ కృష్ణకాంత్



గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించిన రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ స్వయంగా పరిశీలించారు. పెరేడ్ బాగుందని, ఇదే స్ఫూర్తితో ఆదివారం కూడా పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలన్నారు.

వివరాలు 02లో

# డా.కిషోర్స్ థింక్ నెక్స్ట్ స్కూల్ వార్షిక క్రీడోత్సవం

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం డాక్టర్ కిషోర్స్ రత్నం థింక్ నెక్స్ట్ ఒలింపియాడ్ స్కూల్ వార్షిక క్రీడోత్సవం 'స్పోర్ట్స్ మీట్, స్పోర్ట్స్ అవార్డ్ విన్నింగ్ సేర్మనీ'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కిషోర్స్ రత్నం జెన్ నెక్స్ట్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు పాల్గొని స్పోర్ట్స్ ఫైర్‌ను వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన

-మిగతా 2లో








# సభ్య సమాజం తలదించుకుంది.. మానవత్వం మంట కలిసింది

## రాష్ట్రంలో కుల వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉండడం సిగ్గుచేటు - కూటమి ప్రభుత్వం విఫలం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా పొదిలి మండలం సల్లూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు యాదవ్ అనే వ్యక్తి మృతి చెందితే.. ఆయన అంత్యక్రియలను హిందూ స్మశాన వాటికలో నిర్వహిస్తుంటే, అగ్రవర్ణాలకు చెందిన వారు అడ్డుకోవడాన్ని ఏపీ రాష్ట్ర కోకన్వీనర్ భాస్కర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సల్లూరు గ్రామంలోని హిందూ స్మశాన వాటిక వద్దకు తీసుకొని వచ్చిన మృతదేహాన్ని అంత్యక్రియలు చేయకుండా అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కారంచేడు, చుండూరు ఉద్యమాలు ఇలాంటి చర్యల వల్లే నాంది పడిందని, కాబట్టి ప్రభుత్వాలు ఆదిలోనే వీటికి ముగింపు పలకాలన్నారు. బీసీ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. అంత్యక్రియలను అడ్డుకున్న అగ్రవర్ణ కులస్తులపై పోలీసులు కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సమన్వయ కమిటీని ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీసీ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ బొమ్మినాగ కిషోర్ యాదవ మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుండడం సిగ్గుచేటన్నారు. పలువురు ఈ సంఘటనకు చలించి పరామర్శించడానికి వెళితే.. కేసులు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సమన్వయ కమిటీ కో కన్వీనర్లు నక్క దినేష్ యాదవ్, మన్యం రాము గౌడ్, సోమ గోపాల్ నేత తదితరులు పాల్గొన్నారు.



### నెల్లూరు సిటీ నాయకులతో

# మంత్రి నారాయణ సమావేశం



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

విజయవాడలో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి సిటీ నియోజకవర్గ డివిజన్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, ఇతర నాయకులు హాజరయ్యారు. నియోజకవర్గంలో 1,55,278 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడంపై నాయకులను మంత్రి నారాయణ అభినందించారు. నియోజకవర్గం అభివృద్ధి, పార్టీని మరింత బలోపేతం చేయడంపై నాయకులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా.. వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## డా.కిషోర్స్ థింక్ నెక్స్ట్ స్కూల్ వార్షిక క్రీడోత్సవం

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇస్తు న్నామని చెప్పారు. అందుకే మా విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొని జిల్లాస్థాయికి, రాష్ట్రస్థాయికి ఎంపికవుతున్నారని చెప్పారు. అదేవిధంగా వివిధ రకాలైన క్రీడలు 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్ రేస్, 400 మీటర్ల రీలే, లాంగ్ జంప్, షార్ట్ పుట్‌లలో విజయం సాధించిన విద్యార్థులను మెడల్స్‌తో, సర్టిఫికెట్లుతో అభినందించారు. క్రీడోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను డైరెక్టర్లు డాక్టర్ కె.కృష్ణకిషోర్, వాసంతి కిషోర్ అభినందించారు. కార్య క్రమంలో మేనేజర్లు రాజేష్, అజయ్, ఏఓలు తుహీన, సునీల్, ఖాసీం, పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రంగోత్సవ్‌కు ఎంపికైన నెల్లూరు జిల్లా విద్యార్థులు

**బుచ్చిరెడ్డిపాలెం/ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :**

ఈనెల 22న ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ డైట్‌లో జరిగిన జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీలలో ముగ్గులు (రంగోలి), చేతిరాత విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు.. శుక్రవారం (24న) విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి రంగోత్సవ్ పోటీలలో కూడా ప్రథమస్థానంలో నిలిచి త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి రంగోత్సవ్ పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించి, రాష్ట్ర ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష అధికారులచే జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలియజేశారు. అలాగే విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, వారి ఎస్కార్ట్ టీచర్‌లకు, ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న వివిధ రకాల కళా నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖలు, ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ, ప్రభుత్వ డైట్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రంగోత్సవ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ డైట్‌లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని రకాల యాజమాన్యాలకు చెందిన పాఠశాలల నుండి 6 నుండి 12 తరగతులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులలో.. చేతిరాత (హ్యాండ్ రైటింగ్)లో కొడవలూరు మండలం గండవరం జెడ్పీహెచ్‌ఎస్‌లో 7వ తరగతి చదువుతున్న ఎస్కే అయేషా నిలవగా, ముగ్గులు (రంగోలి) పోటీల్లో పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి.దీక్షిత, సీహెచ్ మేఘనలు నిలిచారు. కార్యక్రమంలో డైట్ ఉపన్యాసకులు డి.నర్సింగరావు, ఎస్‌బీ దాస్, కె.విజయచంద్ర, ఎన్.శివ, కె.షఫీ అహ్మద్, బోధనేతర సిబ్బంది, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్

### ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించిన రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ స్వయంగా పరిశీలించారు. పెరేడ్ బాగుందని, ఇదే స్ఫూర్తితో ఆదివారం కూడా పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలన్నారు. జెండా వందనంకు విచ్చేసే ముఖ్యఅతిథి, అతిథులు గౌరవార్ధం ఇచ్చే వందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరినీ డిఎఫ్‌ఎండి ద్వారా తనిఖీ చేసి పంపాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. జెండా వందనంనకు వచ్చే ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్థులు, ప్రజలకు సరియైన సదుపాయాలపై పలు సూచనలు ఇచ్చారు. గణతంత్ర వేడుకల మొదలు కార్యక్రమం నుండి చివరి వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) మునిరాజ, డిఎస్పీలు చంద్రమోహన్, శ్రీనివాసరావు, ఆర్‌ఐలు హరిబాబు, అంకమరావు, పౌల్ రాజు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరరావు, ఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో సమస్యలను పరిష్కరించండి

*(మొదటి పేజీ తరువాయి)*

అంబులెన్స్ కూడా రాలేని అధ్వానస్థితిలో ఉన్నాయని చెప్పారు. దీనికితోడు ఆ బురదలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పరిస్థితి చక్కదిద్దలేదన్నారు. కాలనీలో నెలకొన్న సమస్య పరిష్కారం చూపాలని కోరారు. అంతేకాక కాలనీల్లో తాగునీరు సరఫరా లేకపోవడంతో సుదీర్ఘ ప్రాంతాల నుంచి నీరు తరలించాల్సి వస్తుందని వివరించారు. ఇందుకు చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించి.. తాగునీరు పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతామని తెలిపారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి బద్ధులై ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నందుకు గర్వపడాలన్నారు. గణతంత్ర దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## త్వరలో గ్రామీణ రహదారులకు సరికొత్త సొగసులు



*(మొదటి పేజీ తరువాయి)*

10 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు రూ.2.66 కోట్లతో పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులతో పునర్నిర్మాణం చేపట్టి దళిత విద్యార్థుల ఉజ్వల భవిష్య త్తుకు కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ సారథ్యంలో అభివృద్ధి పనులను పెద్దఎత్తున చేపడుతున్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో పీఆర్ ఇంజనీర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాల వైపు కాకుండా ఆటల వైపు దృష్టి సారించాలి : సీఐ




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యువత చెడు వ్యాసనాల వైపు కాకుండాఆటల వైపు దృష్టి సారించాలని ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ సూచించారు. శనివారం స్రేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ అందించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆత్మకూరు పట్టణంలోనే 13వ వార్డు పరిధిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ నందు జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో ఎస్ఆర్ఈడీ సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఎన్ఎస్ యూత్ క్లబ్ కమిటీ మెంబర్స్‌కు స్పోర్ట్స్ మెటీరియల్‌లను ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ గంగాధర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులలో యువత చెడు అలవాట్లకు వ్యసనాలకు అలవాటు పడకుండా నెహ్రూ యువ కేంద్రం వారి సౌజన్యంతో స్పోర్ట్స్ మెటీరియల్‌ను ద్వారా అందించడం మంచి పరిణామం అన్నారు. అలాగే ప్రతి ఒక్క యువత ప్రతి ఇంటి నుండి ఒక స్పోర్ట్స్ మెన్ గా తయారై వారి కుటుంబ ఆర్థిక మూలాలను అధిగమించి వారి కుటుంబ సభ్యులకు సహాయ పడాలని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్టు ధరించాలి మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. అలాగే ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి ఆరోగ్య సమస్యలను తెచ్చుకొని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేయుచున్నారని, అలాంటి వారు ఈరోజు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మీకు ఇచ్చేటువంటి వాలీబాల్, చెస్ క్యారమ్స్ షటిల్ బ్యాట్మెంటు ఇవి యువతకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చే ఆటలు కాబట్టి ప్రతి ఒక్క యువత ఆటలతో మరియు ఇంటి యొక్క సమస్యలను తీర్చగలిగితే కుటుంబంలోనే ప్రతి యువత దేశానికి గర్వకారణంగా నిలుస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వాగాల శ్రీహరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.కోనయ్య యూత్ క్లబ్ ప్రెసిడెంట్ యు.సుధాకర్ బి.బాబు, మనోజ్ సునీల్ కె.వెంకటేశ్వర్లు, యూత్ క్లబ్ మెంబర్స్ మహిళలు సుమారు 70 మంది పాల్గొన్నారు.

# ఎండీ బాషకు ఘనంగా వీడ్కోలు పలికిన జీడీడీ దివాకర్



**కావలి, మేజర్‌న్యూస్ :** పీఏబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సహోదరుడు ఎండీ బాష అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది. శనివారం ఆయన మృతదేహాన్ని కావలి పట్టణంలోని ఏబీయం కాంపౌండ్ ఆవరణంలో ఉన్న చర్చిలోకి తీసుకువచ్చారు. అనంతరం ఎండి బాష మృతదేహానికి జీడీడీ దివాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రార్థనల మధ్య క్రిస్టియన్ స్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిడిడి దివాకర్ మాట్లాడుతూ.. బాష చాలా మంచి వ్యక్తి అని ఆయనతో చాలా కాలం కలిసి ఉన్నానని తెలిపారు. ఈరోజు భాష మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఉద్యోగ రిత్య హైదరాబాదులో ఉన్నతమైన స్థానంలో ఉంటూ తన దగ్గరికి వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా పలకరిస్తూ ఎంతో ఆప్యాయంగా ఉండేవాడని గుర్తు చేశారు. ఎవరు ఏ సమయంలోనైనా తన దగ్గరికి వెళితే వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి అతిథి మర్యాదలు చేసేవారని తెలిపారు. భాష తన మేనమామ కూతురి భర్త అని వారి కుటుంబంతో వారికి మంచి సంబంధం ఉండేదని వారి ఇద్దరు పిల్లలు కూడా తన దగ్గరే ఉండేవారిని ఎన్నోసార్లు ఉదయగిరికి పిల్లల్ని తీసుకుని పోయి సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. భాష ఒక ముస్లిం మతానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ కులాంతర వివాహము చేసుకొని దేవుడు యందు భయభక్తులు కలిగి చివరి వరకు జీవించారని అన్నారు. ఆయన చివరి కోరిక మేరకు ఆయన చనిపోతే సమాధి కావలిలోనే చేయాలన్న కోరిక మేరకు జీడీడీ దివాకర్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యుల మధ్యన ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు.

# మర్రిపాడులో ఘనంగా ఓటరు దినోత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పడమటి నాయుడుపల్లి గ్రామంలోని ఎంపీయుపి పాఠశాలలో శనివారం ఓటు ప్రాధాన్యం తెలియజేసేందుకు, పౌరుల బాధ్యతను, వారి భవిష్యత్ ఉన్నతికి తోడ్పడే ఓటు విలువ తెలిసేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య ఆధ్వర్యంలో నేషనల్ ఓటర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య మాట్లాడుతూ ఓటు అనే రెండక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉన్నదని, ఓటు వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తిస్తుందని వ్యవస్థ మార్పుకు నాంది పలుకుతుందని అందుచేత ఓటు హక్కున్న ప్రతి వయోజనుడు తమ ఓటును వేసి, తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకొని, సుపరిపాలన సాధించేందుకు తమ సామాజిక బాధ్యతను గుర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే సాధ్యవవుతుందని అన్నారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థ పైవిద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ మేకల చిన్నబి, చిలపం కొండయ్యకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## జనసేనకు గాజు గ్లాసు హర్షదాయకం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తును కేటాయించడం హర్షదాయకమని జనసేన నాయకులు పేర్కొన్నారు. గాజు గ్లాసును రిజర్వ్ చేసిన సందర్భంగా, కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చినందుకు వారు హర్షించారు.ఆత్మకూరు జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచన మేరకు కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు జె.పి.ప్రసాద్, సంగం మండల నాయకులు దాడి భాను కిరణ్, పట్టణ నాయకులు పేమల సురేంద్ర, గడ్డం వంశి, పాటి రాఘవ, నాగేంద్ర, అనంతసాగరం మండల నాయకులు బత్తల వెంకట రమణ, ఏఎస్ పేట మండల నాయకులు దొరస్వామి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల జాతీయ రహదారి వద్ద చీరాల నుండి నెల్లూరుకి వెళ్తున్న బియ్యం లారీ శనివారం ఉదయం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమా లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. జాతీయ రహదారి భద్రత సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ నియంత్రించి క్రేన్ సహాయంతో లారీను తొలగించారు.

## గొట్టిపాటికి నివాళులర్పించిన మనవ రవిచంద్ర



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ మన్నవ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండపనాయుడు 23వ వర్ధంతి సందర్భంగా శనివారం కావలి ఏరియా వైద్యశాల దగ్గర ఉన్న ఆయన కాంసం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రవిచంద్ర మాట్లాడుతూ.. జిల్లా రాజకీయాల్ని శాసించిన వ్యక్తి గొట్టిపాటి అని, రైతుల కొరకు నిరంతరం పోరాడి రెండు కార్లు పంట పండేందుకు కావలి కాలువకు ఎంతో కృషి చేశారని, విలువులతో కూడిన రాజకీయాన్ని ప్రజలకు తన శిష్యులకి నేర్పించారని, అదే వాటిలో మేం కూడా ఇప్పటికీ పయనిస్తున్నామని తెలిపారు. యువత కూడా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలు చేయాలని తెలిపారు.

## మంత్రిని కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని ముత్యాలంతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొద్దిసేపు రాజకీయాల గురించి చర్చించారు. అనంతరం మాలేపాటితో కలిసి వచ్చిన దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులైన వెంకారెడ్డి, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, తదితరులు కూడా పరిచయం చేశారు.

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను వదులుకోను

## - నుడా ఛైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్క కార్యకర్తను వదులుకోనని, జీవితాంతం వారికి అండగా ఉంటానని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. 46వ డివిజన్ కు చెందిన టిడిపి నేత ఎన్టీఆర్ వీరాభిమాని గుమ్మడి పూడి శ్రీనివాసులు అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకున్న కోటంరెడ్డి.. ఆయన హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆర్థిక భరోసా కల్పించారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన తనను సంప్రదించాలంటూ కోటంరెడ్డి ఆయనకు ధైర్యం చెప్పారు. తనను గుర్తు పెట్టుకుని, హాస్పిటల్‌కి వచ్చి యోగ క్షేమాలు అడగడంతో శ్రీనివాసులు ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు.. పార్టీకి అండగా ఉన్న ప్రతి ఒక్కరూ తనకు ఆత్మబంధువులని, అలాంటి వారిని వదులుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ అరాచకాలకు వ్యతిరేకంగా తాను చేసిన పోరాటంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కోటంరెడ్డి అన్నారు. నిజమైన కార్యకర్తలకు అండగా ఉండే అవకాశం నందమూరి బాలకృష్ణ తనకు కల్పించారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోవింద్ ఆచారి పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి మెరుగుపరచుకోండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి మెరుగుపరచుకోవాలని అదాని ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం సూచించింది. శనివారం గ్రామీణ మహిళలు తమ నైపుణ్యం ద్వారా ఆర్థిక అభివృద్ధికి, అదానీ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటగిరి ఆధ్వర్యంలో పోర్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మధుర నగర్‌లో మేకింగ్ ట్రైనింగ్ పచ్చళ్ళు ఊరగాయలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతతో పౌష్టికాహారాన్ని ఎలా తయారు చేయాలి విషయంపై మేకింగ్ ట్రైనింగ్, ఊరగాయల తయారీ శిక్షణ 20మంది మహిళలు శిక్షణ పొందారు. అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆర్ సెల్వరాజ్ డాక్టర్ సిహెచ్ రమేష్‌బాబుతో పాటు షేక్ షాహుల్ హమీద్, టి.అరుణ్, కె.రమేష్ బాబు, పి.మురళి అదానీ ఫౌండేషన్ నుంచి శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కేవీకేలోని హెూం సైన్స్ సైంటిస్ట్ డాక్టర్ బి. విజయశ్రీ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళల జీవనోపాధిని శిక్షణ ఎంత ఉపయోగపడుతుందని తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈవో జగదీష్ పటేల్ ఆధ్వర్యంలో అదానీ ఫౌండేషన్ కృషి జీవనోపాధి పెంపుదల శిక్షణను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదాని విద్యా మందిర్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పెద్ద కాపు శివ, ఈశ్వరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు అధికారులకు అవార్డులు






**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలందించినందుకు గానూ నెల్లూరు తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ వి.కె.శీనానాయక్ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన శీనానాయక్ ఓటింగ్ శాతం పెంచేందుకు విశేషంగా కృషి చేసినందుకు, సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు గానూ రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. అలాగే రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ఓఎస్డీగా పనిచేస్తున్న గోళ్ల వెంకటేశ్వర్లు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు చీఫ్ సెక్రటరీ చేతులమీదుగా రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. మనుబోలు తహశీల్దారుగా పనిచేస్తున్న సుబ్బయ్య బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన సమయంలో ఉత్తమ సేవలకు గానూ అవార్డు అందుకున్నారు. గతంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ గా పనిచేసిన పి.దేవి కుమారి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఏఈఆర్‌వోగా ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు అందుకున్నారు. ఉదయగిరి బిఎల్ఓ వై.హజరత్ బి, కావలి బిఎల్ఓ కే.నాగార్జున నెల్లూరు జిల్లా నుంచి అవార్డులు అందుకున్నారు. జిల్లాకు చెందిన అధికారులు రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# మేయర్ భర్త @ కమీషనర్ సీసీ

- కార్పొరేషన్లో రగడ
- ఒకరిపై ఒకరు కేసులు
- మళ్ళీ మొదలైన రాగదల కంపు

ఈ మధ్య కార్పొరేషన్లో గొడవలకు గ్యాప్ వచ్చిందని ప్రశాంతంగా ఉండనుకొన్న సమయంలో.. మళ్ళీ రగడ జరిగి గొడవలు సంప్రదాయాన్నీ కొనసాగించారు.. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొన్నారు. వివరాలు ఇలా వున్నాయి.

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలోని కమిషనర్ సీసీగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ శనివారం ఉదయం మేయర్ పేషీలోని కంప్యూటర్లో ప్రింట్లు తీసుకునేందుకు రాగా మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ కమిషనర్ సిసి ని అనుమతి లేకుండా ఎందుకు వచ్చారని వారించగా వారి ఇరువురి మధ్యన స్వల్ప వివాదం నెలకొంది. ఇదిలా ఉండగా ప్రవీణ్ తనని మేయర్ భర్త జయవర్ధన్ తనను తిట్టి తన విధులకు ఆటంకం కలిగించారని అదేవిధంగా తలుపుకు తాళం వేసినట్లు నాలుగు నగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగానెల్లూరు నగర మేయర్ పొట్లూరిస్రవంతి భర్త జయవర్ధన్ కూడా కమిషనర్ సిసి ప్రవీణ్ కుమార్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నాలుగవ నగర పోలీసులు ఇరువురి ఫిర్యాదులపై దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# మండల సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నందు శనివారం మండల సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. బ్యాంకు లింకు రుణాలు తోపాటు సంఘ బంధాల పనితీరుపై నెలవారి సమీక్ష సమావేశంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. స్త్రీ నిధి ఏజీఎం వెంకటేశ్వర్లు, ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, ఏపిఎం నిర్మల, సీసీలు, సంఘ బంధాల అధ్యక్షులు, వివోఎల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాల పైన అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తహసిల్దార్ కార్యాలయంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం మండల ఎన్నికల ఆపరేటర్ అనుపమ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. మండల తాసిల్దార్ కార్యాలయం నుండి తిప్ప జాతీయ రహదారి సంఘం మీదుగా ర్యాలీ నిర్వహించి ఓటుకు నోటు సమాజానికి చేటు, బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సురేష్ బాబు హాజరై 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని అన్నారు. అనంత తిప్ప కూడలి వద్ద భారత పౌరులమైన మనం ప్రజాస్వామ్యంపై విశ్వాసం మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలు, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతాయని కులం మతం వర్గం బాష తేడా లేదా ఎటువంటి వత్తిడీలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సీనియర్ ఓటరుకు చిరు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్ భరత్ కుమార్, ఆర్ఐ రమా కుమారి, టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, లేల్లపల్లి సుధీర్ బాబు, వీఆర్వోలు, విఏవోలు, సచివాలయ సర్వేలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'తాళిబచావో' అట్టకెక్కిన ఎన్నికల హామీలు

- ఎడాపెడా అప్పులు.. డైవర్షన్ పాలిటిక్స్
- కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ నారపు రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచిన సూపర్ సిక్స్ అమలు చేయకపోవడానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జ్ నారపు రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తాళి బచావో కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపు మేరకు తాళిబచావో కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ అమలు చేస్తామని మాయమాటలతో మోసపూరిత వాగ్దానాలతో ప్రజ లను వంచించి, ఓట్లు దండుకున్నారని కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ప్రజాగళం పేరిట ఉమ్మడి మేనిఫెస్టో ద్వారా అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ఏట ప్రతి మహిళకు 15వేల రూపాయలు, చదువుకున్న ప్రతి విద్యార్థికి నెలకి 1500 చొప్పున వాగ్దానం చేసిన ప్రభుత్వం రైతులు అన్నదాతల ఆదుకుంటానని సంవత్సరానికి 20000 అందిస్తానని చేసిన వాగ్దానం, మహిళలకు ఉచిత బస్సు ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి 3వేలు, అదేవిధంగా సంవత్సరానికి 20లక్షల ఉద్యోగాలు, బీసీ వర్గాలని ఆదుకుంటామని జనసేన బిజెపి టిడిపి వరుసగా అబద్ధాలు చెప్పి ఆంధ్ర ప్రజల్ని వంచించారని ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ తరఫున నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులన్నీ నిరసనకు సంఘీభావం తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో రూరల్ ఇంచార్జ్ ఫయాజ్, ఏటూరి శ్రీనివాసన్ రెడ్డి మోహన్ రెడ్డి, మీడియా ఇన్‌చార్జ్ అడ్వకేట్ కే సంజయ్ కుమార్, ఓబీసీ జిల్లా చైర్మన్ నరేష్, హుస్సేన్ భాష గణేష్ మల్లికార్జున్ రెడ్డి బద్రి కిషోర్ ఐఎన్టియుసి నాయకులు రాజా సేవాదళ్ సుజాత, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోనలో భక్తుల అగచాట్లు

- ఆర్టీసీ సమయ పట్టిక లేక ఆటోలని ఆశ్రయిస్తున్న ప్రయాణీకులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన పెంచలకోనలో ఆర్టీసీ అధికారులు బస్సుల రాక పోకల సమయ పట్టిక ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ సమయంకి వస్థాయో ఏ సమయంకి పోతాయో తెలియక ఆటోలలో ప్రయాణం చేసి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇకనైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి సమయ పట్టిక బోర్డులను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించండి : సీఐ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** వాహనాలు నడిపేటప్పుడు ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని సంగం సీఐ వేమారెడ్డి పేర్కొన్నారు 59వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శనివారం ఏఎస్ పేటలోని ఆటో డ్రైవర్లతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు పలు సూచనలు అందజేశారు. ఆటోలో డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోనివ్వకూడదని సూచించారు అధికలోడుతో వెళ్లకూడదని పేర్కొన్నారు. డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట ఎస్ఐ ఏ సైదులు ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

2011 జనాభా గణన డేటాలోని లోపాలుతో..

# ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రభావం

- పీఎం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం నిర్వీర్యం అవుతోందని ఆవేదన : బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 2011 జనాభా గణన డేటాలోని లోపాల ఆయుష్మాన్ భారత్ పథకం అమలులో సమస్యలు తలెత్తుతున్నాయని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు .2011 జనాభా గణన డేటా ఆధార్‌కి లింక్ ఇవ్వడం వల్ల చాలామందికి ఈకేవైసీ చేయకపోవడం, పలువురి పేర్లు లేకపోవడం, పేరు, లింగం తప్పులు ఉండటం వల్ల ఆయుష్మాన్ భారత్ కార్డుల జారీలో ఆలస్యం అవుతోందనీ, ముఖ్యంగా 70 సంవత్సరాల వయస్సు లోపు వృద్ధులు ఈ సమస్యతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. 2011 జనాభా గణన డేటాలో లేనివాళ్ళు అవగాహన లేక ఏబీహెచ్‌ఏ కార్డు తీసుకొని వెళ్లి ఇతర రాష్ట్రాల నుండి తిరిగి వస్తున్నారు. ఈ సమస్య కారణంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం నిర్వీర్యం అవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆమోదించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా ఇంకా లబ్ధిదారుల చేతికి చేరకపోవడం మరో ప్రధాన సమస్యగా ఉందని, చాలా మంది ప్రజలు తమ పేర్లు ఆమోదితమైనప్పటికీ, కార్డులు అందకపోవడం వల్ల పథకం ద్వారా అందే ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారు. 2011 జనాభా గణన డేటాను తిరిగి రీసర్వే చేసి సరిచేయాలని, కొత్త వారిని జనాభా గణనడేటాలోచేర్చాలని, ఆయుష్మాన్ భారత్ పథకం అమలును సులభతరం చేయాలనీ సంబంధిత అధికారులను కోరుతున్నన్నారు. ఏబీహెచ్‌ఏ కార్డు మరియు ఏబీ పీఎంజేఏవై కార్డుల మధ్య ఉన్న వ్యత్యాసం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ఆయుష్మాన్ భారత్ పథకం లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అందించాలంటే డేటానుసరిచేయడం అత్యవసరం అన్నారు.

## ఏఎస్ పేటలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేటలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని డిప్యూటీ తహసిల్దార్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు వీఆర్వోలు బిఎల్వోలు సిబ్బంది విద్యార్థులతో కలిసి నగర ఖాన మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు ఎంతో విలువైనదని తెలిపారు. ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్‌ను తొలి ఓటు హక్కు పొందిన వారిని శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్ వలీ, ఏఎస్ఓ రాజేంద్ర, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పాలూరు, అనంతమడుగులో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపూరం మండలంలోని పాలూరు అనంతమడుగు వేర్వేరు ప్రాంతాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ సభలలో రైతులతో చర్చించిన విషయాలు: అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడొద్దు అని తెలియజేశారు. అధిక నత్రజని ఎరువులు వాడటం ద్వారా తెగుళ్ళు, పురుగులు ఎక్కువగా సోకే అవకాశం వుంది అలానే ప్రతి రైతు కూడా సిఫారసు మేరకే ఎరువుల వాడకం వుండాలని, అలానే వరి పంట పరిశీలించి దోమ ఆకు పురుగు గమనించడం జరిగిందని, అలానే నిమ్మ పంటని కూడా పరిశీలించారు. ఎక్కువ బూజు తెగులు, గజ్జి తెగులు, మసి తెగులు, ఎందు కొమ్మ తెగులు గుర్తించుట జరిగిందని, పంట పొలాల్లో ఉన్నటువంటి తెగుళ్లకు సంబంధించి రైతులకి మందుల సిఫారసు చేయడం జరిగింది. అయితే ఏ తెగులుకు ఎంత మోతాదులో మందులు వాడాలో రైతులకు పలు సూచనలు సలహాలు మండల వ్యవసాయ అధికారి హైమావతి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## హైరింగ్ విధానంలో వాహనంకు దరఖాస్తు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్, విజయవాడ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో డీఈఐసీ నెల్లూరు నందు, హైరింగ్ విదానంలో పేషెంట్ ట్రాన్స్పోర్ట్ కొరకు అనుమతి ఇవ్వడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెహికల్ సీట్స్ పరిమితి 08 వరకు ఉండవలసి ఉందని నెలకు 60వేల రూపాయలు చెల్లించబడును. వివరముల కొరకు డీఈఐసీ మేనేజర్, మొబైల్ నెంబర్ 8466959902ను సంప్రదించగలరు.

# మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి సమాజంలో మహిళలు మహిళా చట్టాలపై అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని జిల్లా న్యాయ సేవదికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి కె.వాణి పేర్కొన్నారు. జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవ అధికారికి సంస్థ ఆధ్వర్యంలో కావలి మండల న్యాయ సేవ అధికారిక సంస్థ సహకారంతో శనివారం బోగోలు మండలం కేంద్రంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. న్యాయమూర్తి కే.వాణి మాట్లాడుతూ.. మహిళల హక్కులు పరిరక్షణ కొరకు జాతీయ స్థాయిలో మహిళా కమిషన్ పనిచేస్తుందని అలాగే న్యాయవ్యవస్థలో లోక్ అదాలత్ కూడా మహిళలకు చట్టాల పట్ల అవగాహన పెంపొందిస్తూ ముఖ్యంగా మహిళల్లో న్యాయవిజ్ఞానాన్ని అందించి అందరికీ న్యాయం అంచే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కావలి సీనియర్ సివిల్ జడ్జి, లోక అదాలత్ చైర్మన్ ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. మహిళల వరకట్న నిషేధ చట్టం మరియు లింగ నిర్ధారణ నిషేధ చట్టం బాల్యవివాహాల నిషేధంపై మహిళలకు అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవాధికారికి సమస్త హెల్ప్‌లైన్ 15100 సాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ.సుధాకర్ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమ సింహ, స్పెషల్ మేస్త్రి పరశురాం, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి, స్థానిక ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది కెనడి, న్యాయవాదులు శ్రీదేవి జయలక్ష్మి అభిషేక్, బిట్రగుంట ఎస్ఐ బోజ్య నాయక్ మహిళలు పోలీస్ సిబ్బంది లోక అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న మహిళలకు జ్యూట్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు.

# రాజకీయాలకు విలువలు నేర్పిన నేతకొండప నాయుడు



## గట్టుపల్లిలో గొట్టుపాటి కొండప నాయుడు వర్ధంతివేడుకలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం ప్రజల గుండెల్లో ఆరాధ్య దేవుడిగా, రైతుల పక్షపాతిగా నిలిచి ఆయన రాజకీయాల్లో ఉన్నన్ని రోజుల్లో ప్రజాసేవే పరమావిధిగా భావించి చేసిన సేవలు ప్రతి ఒక్క రాజకీయ నాయకునికి ఆదర్శనీయమని గట్టుపల్లికి చెందిన టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం గట్టుపల్లి లో టీడీపి నాయకుడు కొల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో స్వర్గీయ కొండప నాయుడు 23వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ఆయన వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ.. జలదంకి మండల రైతాంగానికి సాగునీటి వనరులు కల్పించేందుకు ఉత్తర కాలువ సాధనకు ఆయన చేసిన కృషి కొనియాడారు ఆయన పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత రాజకీయాల్లో ఉన్నంతకాలం ప్రజలఅభ్యున్నతికి రైతుల సంక్షేమానికి కృషి చేశారని వివరించారు. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేయాలని లక్ష్యం తప్ప మరొకటి ఉండకూడదని రాష్ట్ర చరిత్రలోనే వివరణ ఇచ్చిన నేతగా కొండప నాయుడు గుర్తుంది పోయేలా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ము నగాల తిరుమలరెడ్డి, టిడిపి నాయకులు తలపునేని మధుసూదన్ రావు, మండల టిడిపి ఉపాధ్యక్షులుకంచర్ల వినోద్, మోదేపల్లి మాలకొండయ్య, గంట అశోక్, అంబటి ప్రసాద్, పచ్చ పెంచుల నాయుడు, కంచర్ల రామచంద్రయ్య, బుట్టి దర్గా బాబు, దివి శ్రీనివాసులు, మాధవరావు, గొట్టిపాటి లోకేష్, శివరామయ్య, నల్లూరి హరి, బిజెపి నాయకులు కుట్టు బోయిన మాధవరావు యాదవ్, జనసేన నాయకులు రామ్ చైతన్య, మండలంలోని కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి కోడు కాడలు నివారణకు నారుమడిలో..

## కార్బో ఫ్యూరాన్ గుళికలు వాడాలి : ఏడీఏ

**బుచ్చిరెడ్డిపాలెం / ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట సబ్ డివిజన్‌లోను, నెల్లూరు జిల్లాలో అన్ని మండలాల్లోనూ, నాటిన వరి పైరులో అక్కడక్కడ ఉల్లికోడుపురుగు పంటను ఆశించి ఉన్నదని, ఇది వచ్చుటకు కారణం నాట్లు ఆలస్యంగా వేయడం వలన గాలిలో తేమ 80శాతం ఉండడం వలన, సెప్టెంబర్ మాసంలో 200 మిల్లీమీటర్లు వర్షపాతం పాడడం వలన ఇది వస్తుంది అని ఇందుకూరుపేట ఏడిఏ ఏ రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది నారుమడిలోనూ, వరి నాటిన తర్వాత పిలకలు పెట్టే దశలోనూ ఆశిస్తుందని, దీనివలన నాటిన పైర్లులో దిగుబడులు తగ్గిపోయే దానికి అవకాశం ఉన్నదన్నారు. అందువలన రైతులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లయితే దీన్ని సకాలంలో పురుగు ను నివారించుకోవచ్చును అని స్పష్టం చేశారు ఉల్లికోడు నష్టపరుసు లక్షణాలు చూసినప్పుడు ఉల్లికోడు కాండము అంకురములో చేరి వృద్ధి చెందడం వలన పిలకలు ఉల్లికోడు కాడలుగా ఏర్పడతాయన్నారు. ఈ పురుగు ఆశించిన కాండము ఉల్లికాడ లాగా లేక గొట్టం లాగా మార్పు చెందుతుందన్నారు. అందువలన ఉల్లికాడలు వచ్చిన పైరు వెన్నులురావు అని, కాబట్టి రైతులు ఇది రాకుండా ఉండాలంటే నారుమడిలో కార్బొ ఫ్యూరాన్ గుళికలు160 సెంట్ నారుమడికి వేసుకోవాలని తెలియజేశారు. నారు ప్రధాన పొలంలో నాటిన తర్వాత ఉల్లికోడు రాకుండా ఉండాలంటే నారు నాటిన 15 రోజుల తర్వాత కార్బొ ఫురాన్ గుళికలు 10కిలోలు ఎకరాకి వేసుకోవాలి అని తెలిపారు. లేక పిప్రోనిల్ గుళికలు 6.5 కిలోలు వేసుకోవాలని, ఒకవేళ పురుగుమందు కొట్టాలనుకుంటే క్లోరోపైరిఫాస్‌ను 2.5 మి.లీ లీటర్ నీటికి చొప్పున కలిపి 500 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు పిచికారీ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

# ఆర్‌ఆర్ డాబా అధినేతకు ప్రముఖులు నివాళి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో ఆర్‌ఆర్ డాబా నిర్వాహకులు పూనూరు రవికుమార్ రెడ్డి ఇటీవల కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యం నుండి కోలుకునే పరిస్థితిలో తనకు తీవ్ర అస్వస్థత ఏర్పడడంతో మద్రాసులో విజయ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి పట్టణంలోని తన స్నేహితులు ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంచి మనస్తత్వం కలిగి వ్యాపార రంగంలో అంచ, లంచలుగా ఎదిగి ఉన్నత స్థితికి వచ్చారని వక్తలు తెలిపారు. శనివారం ఆయన మృతదేహానికి కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగల శ్రీనివాస్ కిరణ్ ప్రత్యేకంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా బలిజేపల్లి వెంకటేశ్వర్లు కూడా వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా

# పౌరాణిక పద్యనాటక ప్రదర్శన

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా జ్యోతి చైతన్య కళావేదిక ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కళాకారుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా 27-01-2025 సోమవారం సాయంత్రం 6 గంటలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని బుజ బుజ నెల్లూరు సాయిబాబా గుడి నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రెండు గొప్ప పౌరాణిక పద్య నాటకాలు నిర్వహిస్తున్నామని కళావేదిక చైర్మన్ కె.రమణశ్రీ ఒక ప్రకటన తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి అనేక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు పౌరాణిక జానపద రంగస్థలం పద్య నాటక కళాకారులను గుర్తించి కళా బృందాలుగా ఏర్పాటు చేసి వారి జీవనోపాధి కొరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రదర్శన చేస్తూ ప్రభుత్వ గుర్తింపు పొంది ఉన్నామని కళాకారుల సంక్షేమం కొరకు మా కళావేదిక కృషి చేస్తుందన్నారు ఈనెల 27 తేదీ జరిగే నాటక ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ విశిష్ట అతిథులుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రముఖ సినీ నటులు అజయ్ గోష్ హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాకారులు, కళా అభిమానులు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు.

## దిగ్విజయంగా సాగుతున్న గడప గడపకు కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పలు గ్రామాలలో 8 రోజులు 7 గ్రామాలలో దిగ్విజయంగా సాగిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమం ప్రతి గ్రామంలో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి, వారు చెప్పిన సమస్యలను తెలుసుకోని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి గ్రామంలో 18వరోజు గడపగడపకు కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి నాయకులు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కిట్స్ పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట మండలంలోని ఉల్లాస్ కార్యక్రమంలో పనిచేస్తున్న వాలంటరీ ఉపాధ్యాయులకు కిట్స్ పంపిణీ చేశారు. ఏపిఎం సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.సాయి ప్రసాద్ చేతులమీదుగా ఉల్లాస్ కిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. సమాజంలో అందరికీ జీవితకాల అభ్యసనపై అవగాహన ఉండేవిధంగా ఈ ఉల్లాస్ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఉల్లాస్ వాలంటీర్లు విధిగా బోధించాలని సూచించారు నిరక్షరాశులను అక్షరాసులుగా చేయడమే ఈ పథకం ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి సంస్కరణ సభలో ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప్ప నాయుడు 23వ సంస్కరణ కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఏరియా వైద్యశాలలో ఉన్న గొట్టిపాటి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు తనకంటూ ఒక ముద్ర వేసుకున్న వ్యక్తిని, మంచి మనోభావాలు, విలువలతో కూడిన కలిగి నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేశారని, గొట్టిపాటి శిష్యులు టిడిపిలోనే కొనసాగుతున్నారని తెలిపారు. రాజకీయాల్లో అంచెలంచలుగా ఎదిగిన వ్యక్తి గొట్టిపాటి అని, కార్యకర్తల మనోభావాల కోసం కార్యకర్తల రక్షణ కోసం ఎంత దూరమైనా, ఎంతవరకు అయినా వెళ్లే వారిని అటువంటి మహోన్నత వ్యక్తిని ఈరోజు స్మరించుకోవడం నా అదృష్టమని తెలిపారు. సోమశిల ఉత్తర కాలువ కోసం గొట్టిపాటి చేసిన కృషి మరువలేనిదని నీటిని సాధించిన వ్యక్తి అని తెలిపారు. రైతులు పంటలు పండించుకొని ఆనందంగా ప్రస్తుతం ఉండడానికి



కారణం ఆయనే అని తెలిపారు. అందుకే సోమశిల ఉత్తర కాలువకు, గొట్టిపాటి కొండప నాయుడు, ఉత్తర కాలువ టిడిపి ప్రభుత్వం నామకరణం చేసిందని తెలిపారు. మంచి మనోభావాలు కలిగిన గొట్టిపాటి శిష్యులు ఆయన, ఆశయ సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజమార్, పోతుగంటి అలేఖ్య జనసేన పట్టణ అధ్యక్షులు సాయి బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య సిపిఎం నాయకులు శ్రీరాములు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల నుంచి విద్యార్థుల పరార్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం బాలుర గురుకుల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పరారైన సంఘటన శనివారం చోటుచేసుకొంది. వివరాల మేరకు పాఠశాలలో 9వ తరగతి చదువుతు న్న వెంకటేశ్వర్లు, హర్ష, ప్రణయ్ లు మధ్యాహ్న భోజనం అనంతరం పాఠశాల నుంచి వెళ్లిపోయారు. మధ్యాహ్నం 2.20 గంటలకు నిర్వహించిన స్టడీ అవర్లో ఉపాధ్యాయుడు అటెండెన్స్ పిలవగా ఆ ముగ్గురు విద్యార్థులు హాజర కాలేదు. దీంతో అనుమానం వచ్చి ఉపాధ్యాయులు వసతిగృహాన్ని పరిశీలించగా వారి బ్యాగులు సైతం కనిపిం చలేదు. విద్యార్థులు పాఠశాల నుంచి పరారైన విషయాన్ని ప్రిన్సిపాల్ పుష్పరాజ్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కాగా విధులు ముగించుకుని ఇంటికెళుతున్న ఓ ఉపాధ్యాయుడికి వరికుంటపాడు మండలం జీ.కొం డారెడ్డిపల్లి గ్రామం వద్ద ఇద్దరు విద్యార్థులు రోడ్డుపై కనిపించారు. ప్రిన్సిపాలు సమాచారం అందించడంతో వారిని పాఠశాలకు తీసుకెళ్లారు. పారిపోయిన వెంకటేశ్వర గురించి వారిని అడగా తమకు తెలియదని సమాదానం ఇచ్చారు. దీంతో విద్యార్థి వెంకటేశ్వర్లు పారిపోయిన విషయంపై స్థానిక పోలీసేస్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వారు విచారణ చేపట్టారు.

# సర్పంచ్ అంతక్రియల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సంగం మండలం వీర్లగుడి పాడు గ్రామ సర్పంచ్ గొడుగులూరు చెంచురత్నం నాయుడు గుండెపోటుతో మరణించడం తో వీర్లగుడిపాడు లోని ఆయన స్వగృహం కు శనివారం టిడిపి నాయకులు వెళ్లి చెంచురత్నం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఆయన పార్థివ దేహానికి టీడీపీ జెండా కప్పి నివాళ్లు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికారప్రతినిధి చంద్ర వెంకట సుబ్బానాయుడు, సంఘం మండలం మాజి జెడ్పిటిసి సభ్యులు గంగపట్నం చంద్రశేఖరయ్య, నెల్లూరు జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, ఆత్మకూర్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కొర్రపాటి మంజులా నాయుడు, అప్పారావు పాలెం సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు పయ్యావుల ప్రభాకర్ నాయుడు, నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు మొగల్ యస్దాని, కొలగట్ల గ్రామ నాయకుడు వరదారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు పయ్యావుల మారుతి నాయుడు, శ్రీనయ్య, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా ఓటర్ల దినోత్సవం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి విద్యార్థులకు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఓటును అమ్ముకోకుండా నిజాయి తీగా తమ శ్రేయస్సుకు ఉపయోగపడే వారిని ఎన్నుకొనేందుకు వేసి భవిష్యత్తు తరాలకు మంచిమార్గం చూపాలన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లను సన్మానిచండంతోపాటు వకృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుభద్ర, ప్రిన్సిపాళ్లు ఎల్.నారాయణస్వామి, టీగోపికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నరసిం హులు, ఆర్ఐ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జీవిత భీమాపై భారీ ర్యాలీ

## టాటా ఏఐఏ సంకల్పయాత్ర

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో టాటా ఏఐఏ సీనియర్ లీడర్లు, ఏజెంట్లు జీవిత భీమాపై అవగాహన కల్పిస్తూ శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ మీదుగా కనకమహాల్ సెంటర్, తిరిగి వీఆర్సీ వరకు ర్యాలీ కొనసాగింది. ప్రతి ఒక్కరూ జీవిత భీమా తీసుకోవాలంటూ నినాదాలు చేస్తూ ప్రచారం సాగించారు. చిల్డ్రన్స్ పార్క్, ఆర్ఎస్ఎస్ హైస్కూల్, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం, వీఆర్సీ గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులకి జీవిత భీమాపై అవగాహన కల్పించారు. వీఆర్సీ సెంటర్ నుంచి అయ్యప్పగుడి సెంటర్ వరకు బైక్ ర్యాలీ సాగించారు. సీనియర్ బిజినెస్ అసోసియేట్ తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇన్సురెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ 2047వ సంవత్సరం నాటికి ప్రతి భారతీయుడుకి జీవిత




భీమా ఉండాల్సిందిగా నిర్ణయించిందని అన్నారు. ఆ క్రమంలో జిల్లాలో మొదటిగా టాటా ఏఐఏ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. కుటుంబ పెద్ద దిక్కుని కోల్పోయిన సందర్భాల్లో భీమాలే, ఆ కుటుంబాలని ఆర్థికంగా ఆదుకోగలవని అన్నారు. ప్రమాదాలు, అనారోగ్యాలని అశద్ధగా చూడకూడదని తెలిపారు. ప్రస్తుతం భీమాతో పాటు అనేక పొదుపు, ఆర్థిక ప్రయోజనాలు కలిగించే భీమాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

# నగరంలో దారుణ హత్య

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రేమ వ్యవహారంలో వచ్చిన వివాదంతో సేవకుడు ఒకప్పటి తన ప్రియురాలి తండ్రిని దారుణంగా హత్య చేసిన ఘటన నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జాకీర్ హుస్సేన్ నగర్‌లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. జాకీర్ హుస్సేన్ నగర్‌కు చెందిన మహబూబ్ బాషా బేకరీ వ్యాపారం చేస్తుంటాడు. అదే ప్రాంతానికి చెందిన షాహిద్ కు, మహబూబ్ బాషా కుమార్తెకు గతంలో వివాహ నిశ్చితార్థం జరిగింది. కానీ షాహిద్ ప్రవర్తన సరిగా లేకుండా, విచ్చలవిడిగా ప్రవర్తిస్తుండడంతో మాహబూబ్ బాషా వివాహాన్ని రద్దు చేసుకున్నారు. అప్పటినుండి షాహిద్, మహబూబ్ బాషాపై రక్ష పెంచుకుని సమయం కోసం ఎదురు చూశాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం మృతుడి పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. విషయం తెలుసుకున్న నవాబుపేట సీఐ అన్వర్ భాష సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం శవపరీక్ష నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# యువత ఓటు హక్కును కలిగి ఉండాలి

## విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ భాస్కరరావు




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత ఓటు హక్కును కలిగిఉండటం, వినియోగించుకోవడం రెండూ అతిముఖ్యమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉప కులపతి ఎస్ విజయభాస్కర్ రావు తెలిపారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవంను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తోలుత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలసి విక్రమ సింహపురి విసి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓలు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ సమావేశంను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విసి విజయభాస్కర్ రావు మాట్లాడుతూ.. రాబోయే కాలంలో దేశ భవిష్యత్‌ను నిర్దేశించే యువత తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి యువత నూతన సంవత్సర పండుగను ఉత్సాహవంతంగా చేసుకున్నట్లుగానే, ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికల పండుగ లో కూడా ద్విగుణీకరించిన ఉత్సాహంతో పాల్గొనాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఎన్నికల్లో 95 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో దేశ సరాసరి వయసు 29 సంవత్సరాలని, ప్రతి ఒక్క యువత ఓటు విలువను తెలుసుకుని భాద్యతగా వినియోగించాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ పరిధిలోని 98 కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, తద్వారా నూతన ఓటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కుయని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా చాలామందికి ఓటు హక్కును కల్పించామని, ఇంకా జిల్లాలో 18 ఏళ్ళు నిండిన దాదాపు 60వేల మంది ఓటరుగా నమోదు చేయించుకోవాల్సిన వారున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు గురించి భాద్యత తీసుకోవాలన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ చేరే సమయంలో ప్రతి ఒక్కరినీ ఓటు నమోదు చేసుకునేవిధంగా ప్రోత్సాహించాలన్నారు. పాఠశాల స్థాయిలోనే ఓటుహక్కు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఇతర సాంస్కృతిక క్లబ్బులు ద్వారా కాలేజీల్లో ప్రజాస్వామ్యంలో ఓటుకున్న ప్రాధాన్యతను తెలియజేయాలన్నారు. కాగా జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు తమ అభినందనలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, భారతదేశంలో ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లటానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటరు దినోత్సవ స్ఫూర్తితో యువత అందరూ ఓటు హక్కు నమోదుకు సిద్ధం కావాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అందించిన సందేశాన్ని వర్చువల్‌గా ఆహుతులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను వైస్ చాన్సలర్, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా అందజేశారు. అలాగే ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు కొప్పల నరసయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కృష్ణమ్మ, సుగుణమ్మ, కాంతారావు తదితరులను ఘనంగా సన్మానించారు. చివరగా జిల్లాస్థాయిలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డిఓ అనూష, డీఆర్‌డీఏ పీడీ నాగరాజ కుమారి, ఆర్ఐఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయ కార్యదర్శులు

# సమన్వయంతో విధులు నిర్వహించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** విధుల నిర్వహణలో వార్డు సచివాలయ అన్ని విభాగాల కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 36వ డివిజన్ కెవిఆర్ పెట్రోల్ బంక్, పోలీస్ పెట్రోల్ స్టేషన్ సమీపంలోని ప్రాంతాలలో కమిషనర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా డివిజన్ పరిధిలో నిర్వహించేలా పర్యవేక్షించాలని సూచించారు. భవన నిర్మాణ సామాగ్రి రోడ్లను ఆక్రమిస్తూ డంప్ చేసి ఉన్న వారిని గుర్తించి యజమానులకు నోటీసు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. పూడికతీత పనులకు అడ్డంకిగా ఉన్న కాలువలపై నిర్మించిన ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధులలో గార్బేజ్ పాయింట్లు, ఫ్లోర్ పాయింట్లు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సూచించారు. అనధికార నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి తొలి దశలోనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డివైడర్లపై ఉన్న మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందేలా చూసి, వాటి ఎదుగుదలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, అన్ని విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ : ఎస్పీ

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం పోలీసు అధికారులు, సిబ్బందిచే జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ప్రతిజ్ఞ చేయించారు. ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన ఆయుధమని, ఓటరు దినోత్సవం ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారిత, జాగురూకత, భద్రత కల్పిస్తూ, సమాచారాన్ని అందించడం అన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మీతోపాటు కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు, స్థానికులకు చైతన్యం కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సౌజన్య, డీఎస్పీలు, డిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ పోస్టులకు ఆహ్వానం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్, విజయవాడ వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఎన్‌హెచ్ఎం నందు ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ పోస్టులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తుది మెరిట్ జాబితాను జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు 26వ తేదీన spsnellore.ap.gov.in/notice/recruitment వెబ్‌సైట్ నందు పొందుపరచడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హులైన వారు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్, విజయవాడ వారి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో డీఈఐసీ సెంటర్, ఆత్మకూరు ఎన్‌హెచ్ఎం నందు ఖాళీగా ఉన్న ఆడియోలోజిస్ట్ కమ్ స్పీచ్ థైరిపిస్ట్ 01, డెంటల్ టెక్నీషియన్ 01, పోస్టులు కాంట్రాక్ట్ విధానంలో ఉద్యోగ నియామకాల ప్రొవిజనల్ మెరిట్ జాబితా వివరాలు spsnellore.ap.gov.in/notice/recruitment వెబ్‌సైట్ నందు పొందుపరచడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు గమనించి ప్రొవిజనల్ జాబితా నందు ఏమైనా అభ్యంతరాలు ఉండిన తమ అభ్యంతరాలు డీఈఐసీ సెంటర్ జీజీహెచ్ నెల్లూరు వారి కార్యాలయం 27వ తేదీ నుండి 28వరకు వరకు కార్యాలయ పనిదినంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని కోరారు.

## వేల్పులగుంట యడవల్లి గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం వేల్పులగుంట, కావలి ఎడవల్లి గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాన్ని చిరుమన పశువైద్యాధికారి షేక్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ శిబిరంలో 34 మంది రైతులు పాల్గొన్నారు. 46 పశువులకు చికిత్స అందించి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. వాటిలో 6పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్స చేసామన్నారు. అలాగే గొర్రెలు, మేకలు, దూడలు, పాడి పశువులకు నట్టల నివారణ మందును త్రాపించటం జరిగిందన్నారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక సహాయకులు అస్గర్, చంద్రబాబు, ఖాజానవాజ్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

